www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 269 | శుక్రవారం | 28- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

**పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రికి వినతి.**



3

- యావత్ భారతదేశాన్ని బర్డ్ ఫ్లూ మహమ్మారి భయపెడుతుంది
- తాజాగా మధ్యప్రదేశ్‌లో పిల్లికి బర్డ్ ఫ్లూ
- మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు




## పిల్లులకు బర్డ్ ఫ్లూ..

# నెక్స్ట్ మనుషులకేనా

తొలిఅడుగు డెస్క్ : ఇప్పటికే యావత్ భారతదేశాన్ని బర్డ్ ఫ్లూ మహమ్మారి భయపెడుతుండగా.. ఇప్పుడు మరో అప్‌డేట్ వచ్చింది. ఈ వైరస్ కేవలం కోళ్లలోనే కాదు.. పిల్లులకూ వ్యాప్తిస్తోందని వైద్యులు నిర్ధారించారు. తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది. పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు అని నిపుణులు చెబుతున్నారు. పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు పెరుగుతున్నాయి.

క్లాసికల్‌గా ఏవియన్ వైరస్. కానీ కొన్ని ఉత్పరివర్తనలు ఇతర జంతువులు, పక్షుల్లో వ్యాప్తిం చెందడానికి అవకాశాన్ని కల్పిస్తాయి. కోవిడ్-19 మాదిరిగానే.. ఇది కూడా తన ఆకృతి మార్చుకునే అవకాశం ఉన్నందున ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.' అని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్తలు.. ఈ జనవరిలో నాగ్‌పూర్ సరిహద్దులో ఉన్న చింద్వారాలో పిల్లులకు బర్డ్ ఫ్లూ సోకిన కేసులను గుర్తించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో కూడా కొన్ని పిల్లులు బర్డ్ ఫ్లూ తో మరణించినట్లు చెబుతున్నారు.

శాస్త్రీయ బృందం ఈ వైరస్ 2.3.2.1% వంశానికి చెందినదిగా గుర్తించింది. ఇది భారతదేశం అంతటా పౌల్ట్రీలో వ్యాప్తికి కారణమైన కి చెందినదని పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన పిల్లులన్నింటిలో అధిక జ్వరం, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కనిపించాయని, నమూనా సేకరించిన ఒకటి నుండి మూడు 2

## కశ్మీర్‌లో భారీ హిమపాతం ముప్పు



తొలిఅడుగు డెస్క్ : బండిపోరా కశ్మీర్‌లోని ఒక అందమైన ప్లేస్, కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితులున్న ప్రదేశం. ఇది ప్రధానంగా మంచుతో కప్పబడిన పర్వత శ్రేణులతో నిండిపోయిన ప్రదేశం. ఇక్కడ ప్రత్యేకంగా రాజ్దాన్ పాస్, గురెజ్ లోయ, తులైల్ లోయ, బక్తూర్ మరియు కంజ్లావన్ వంటి ప్రాంతాలు హిమపాతం వల్ల తరచుగా ప్రభావితమవుతుంటాయి. ఈ ప్రాంతంలో 2


### గిన్నిస్ రికార్డులు సృష్టించిన

## మహాకుంభ మేళ



తొలిఅడుగు, లక్నో : ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభమేళ.. శివరాత్రి పర్వదినం (జనవరి 26వ తేదీ) వేళ.. భక్తుల శివ నామస్మరణల మధ్య ముగిసింది. జనవరి 13వ తేదీన ప్రారంభమైన ఈ మహాకుంభమేళ.. దాదాపు 45 రోజుల పాటు సాగింది. ఈ సందర్భంగా దేశ విదేశాల నుంచి వచ్చిన దాదాపు 66 కోట్ల మందికి 2

## నన్ను అరెస్టు చేశారు రాజా...!



తొలిఅడుగు, హైదరాబాద్ : 'నన్ను అరెస్టు చేశారు.. రాజా..!' సినీనటుడు పోసాని కృష్ణమురళి గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లోకి వెళుతూ బయట ఉన్న జనంతో అన్న మాటలివీ! వైసీపీ హయాంలో అప్పటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ సహా అనేకమందిని అసభ్య పదజాలంతో దూషించిన వ్యవహారంలో పోసానిని బుధవారం రాత్రి హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన వ్యాఖ్యల ద్వారా చిత్రపరిశ్రమలో విభేదాలు సృష్టించారంటూ ఆయనపై ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో విచారణ కోసం ఆయనను హైదరాబాద్ నుంచి ఇక్కడకు తీసుకొస్తున్నారన్న సమాచారంతో, వైసీపీ నాయకులు, కార్యకర్తలే కాకుండా జనం కూడా పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్ వద్ద గుమికూడారు. వారిని ఉద్దేశించి పోసాని పై వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ గురుమహేశ్ పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని నిర్ధారించారు. భుజం నొప్పి, గుండె సంబంధిత సమస్యల కారణంగా మందులు తీసుకుంటున్నట్లు గుర్తించారు. కాగా, పోసానిని బుధవారం అర్ధరాత్రికి కర్నూలులోని బెటాలియన్‌కు తరలించారు.

ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పర్యవేక్షణలో పోసానిని ఏడు గంటలపాటు విచారించారు. ఎస్పీ నిర్దేశంలో ఇద్దరు సీఐలు ప్రశ్నలవర్షం కురిపించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌లను ఎందుకు అసభ్యకరంగా తిట్టారు? ఎవరు చెబితే తిట్టారు? ఎవరైనా

# ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం భేటీ

**- పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చర్చ**



తొలిఅడుగు, హైదరాబాద్ : పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ(గురువారం) సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎమ్మార్ ప్రతినిధుల సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి హాజరయ్యారు. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ ప్రతినిధులు కోరారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయికు 2

# హరీశ్.. మాట్లాడేందుకు సిగ్గుండాలి

**మీ సర్కారు విధానాలతోనే ప్రాజెక్టులు దెబ్బతిన్నాయ్.. ఎస్ఎల్‌బీసీ జాప్యానికి బీఆర్ఎస్సే కారణం**



తొలిఅడుగు, హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల కారణంగానే సాగునీటి ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఘటనకు ప్రధాన కారణం గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారేనని ధ్వజమెత్తారు. గురువారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. 'హరీశ్.. మీ సలహాలు మాకు అవసరం లేదు. మీకంటే నిపుణులైన వారే సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. తెలంగాణలో జేబులు నింపుకోవడానికి ఇరిగేషన్ శాఖను నాశనం చేసింది కేసీఆరే. దేవాదుల, సీతారామ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? మాట్లాడేందుకు సిగ్గుండాలి. మే మే మీకన్నా ఎక్కువ పని చేశామని చెప్పడం విడ్డూరంగా ఉంది. హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలే. హరీశ్ మీకు సిగ్గుండాలి. మీ ప్రభుత్వంలో 2

### పురుషులకు ఇబ్బంది

## తప్పినట్లే..!



తొలిఅడుగు, హైదరాబాద్ : తాము డబ్బులు పెట్టి టికెట్లు కొన్నా కనీసం బస్సులో నిలబడే పరిస్థితి లేదని అంటున్నారు. అయితే ఈ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణతోపాటు కర్ణాటకలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా.. తెలంగాణ కంటే ముందే ఈ ఉచిత బస్సు పథకాన్ని ఆ రాష్ట్రంలో అమలు చేసారు. ఇక కర్ణాటకలోని బస్సుల్లో పురుషులకు కూర్చేనేందుకు కాదు కదా.. కనీసం నిలబడేందుకు కూడా కొన్ని సార్లు చోటు ఉండటం లేదు. దీనిపై చాలా మంది పురుషులు ఇప్పటికే చాలాసార్లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే బస్సుల్లో కొన్ని సీట్లు పురుషులకు కేటాయించాలని కర్ణాటక ఆర్టీసీకి సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## వంశీ భార్య కీలక ఆరోపణలు



తొలిఅడుగు, విజయవాడ : గన్నవరం టీడీపీ కార్యాలయంపై 2

# పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్ట్స్ మనుషులకేనా

మొదటిపేజీ తరువాయి

రోజుల్లోపు అవి చనిపోతాయని నిపుణుల అధ్యయనంలో పేర్కొన్నారు. పిల్లులలో కనిపించే వైరస్‌లో 27 ఉత్పరివర్తనలు గుర్తించారు. మానవులతో సహా పెంపుడు జంతువులు, అడవి పక్షులు, క్షీరదాలపై నిఘా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ పక్షులతో పాటు.. జంతువుల్లోనూ విస్తరించడంతో జాగ్రత్త వహరించాల్సిన అవసరం ఉందన్నారు.

మానవులకు ఈ వైరస్ సోకడం చాలా అరుదు అయినప్పటికీ.. వైరస్ మనుషులకు, మనుషుకు మధ్య వ్యాప్తి చెందేందుకు అనువుగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలి. ప్రస్తుతానికి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందనప్పటికీ.. వైరస్‌లో కొనసాగుతున్న మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది.' అని వైరాలజిస్ట్‌లు చెబుతున్నారు. 1 మనుషులకు కొత్త. దానిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి మనుషులకు లేదు. ప్రస్తుతం పక్షుల నుంచి పక్షులకు వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్.. మనుషుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందేలా పరిణామం చెందితే.. పరిస్థితి ఆందోళనకరంగా ఉంటుంది' అన్నారు.

# గిన్నిస్ రికార్డులు సృష్టించిన మహాకుంభ మేళ

మొదటిపేజీ తరువాయి

పైగా భక్తులు.. ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించి తరించారు. అయితే ఈ మహాకుంభమేళ మూడు గిన్నిస్ రికార్డులను నమోదు చేసుకొంది. ఈ మహాకుంభమేళలో భాగంగా హ్యాండ్ పెయింటింగ్ నిర్వహించారు. ఇందులో 10,102 మంది పాల్గొన్నారు. వారంత సమైక్యత, సామాజిక సామరస్యం, సమగ్రతలో ఏకత్వం అనే స్ఫూర్తితో తమ భావాలను వ్యక్తపరిచారని మహాకుంభమేళ అధికారిక వర్గాలు తెలిపాయి. లక్షల మందితో ప్రపంచంలోనే అతి పెద్ద యోగాసానాలు వేశారు. లక్షల మంది భక్తులు ఒకే చోట చేరి.. భక్తి స్తోత్రాలను పఠించారు. ఇలా మూడు గిన్నీస్ రికార్డులను నెలకొల్పారు. ఇక మహాకుంభమేళ ముగిసిన నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ప్రపంచ చరిత్రలోనే ఇది అపూర్వమైనదని.. ఈ సంఘటన మరపురానిదని అభివర్ణించారు. ఈ మహా కుంభమేళ.. ఇంతటి విజయవంతం కావడానికి దార్శనికులు, సాధువులు, అఘోరాలతోపాటు మత పెద్దల ఆశీర్వాద బలమేనని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు.. ఈ కుంభమేళ అద్భుతమైన దృశ్యంగా మలిచారన్నారు. తద్వారా మొత్తం ప్రపంచానికి ఐక్యతా సందేశాన్ని ఇచ్చినట్లు అయిందన్నారు.

45 రోజుల పాటు సాగిన ఈ మహాకుంభమేళలో.. ఆరు ప్రత్యేక తేదీలు ఉన్నాయి.. జనవరి 13వ తేదీ పుష్య పౌర్ణమి, జనవరి 14 మకర సంక్రాంతి, జనవరి 29వ తేదీ మౌని అమావాస్య, ఫిబ్రవరి 3వ తేదీ వసంత పంచమి, ఫిబ్రవరి 12వ తేదీ మాఘ పూర్ణిమ, జనవరి 26వ తేదీ మహా శివరాత్రిలలో అమృత స్నానాలకు భక్తులు పోటెత్తారు.

# నన్ను అరెస్టు చేశారు రాజా...!



ముందుగా స్క్రిప్ట్ రాసి ఇచ్చారా? ఇలా తిట్టడం వెనుక.. ఇంకా ఎవరి హస్తం ఉంది.? వంటి అనేక ప్రశ్నలు పోసానిని అడిగినట్లు సమాచారం. ఇందుకు ఆయన స్పందిస్తూ... 'నన్ను ఎవరూ ప్రేరేపించలేదు. ఎవరూ నాకు చెప్పలేదు. నేనే స్వయంగా మాట్లాడాను. అలా మాట్లాడటం తప్పే' అని పోసాని అన్నట్టు తెలిసింది. ఎస్పీ 17 ప్రశ్నలు వేయగా, ఎక్కువగా నాకు తెలియదు.. గుర్తు లేదని తెలిపినట్టు సమాచారం. ఈ సమయంలో అప్పటి వీడియోలు చూపించగా, 'లవ్ యూ రాజా' అంటూ పొంతనలేని వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది. విచారణ అనంతరం రాత్రి తొమ్మిది గంటల సమయంలో పోసానిని రైల్వేకోడూరు కోర్టులో హాజరుపరచారు. పోసాని తరఫున న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. కాగా, ప్రజలు, జనసేన కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా నోటికొచ్చినట్లు పోసాని మాట్లాడ డం వల్లే ఆయనపై కేసు పెట్టినట్లు ఫిర్యాదుదారు చెన్నరాజుపోడు మాజీ సర్పంచ్ మణి తెలిపారు. టీడీపీ, జనసేన నాయకుల తల్లి, భార్య, బిడ్డల గురించీ ఇష్టమొచ్చినట్లు అసభ్యంగా మాట్లాడారని అన్నారు.

# కశ్మీర్‌లో భారీ హిమపాతం ముప్పు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం భారీ హిమపాతం చోటుచేసుకుంది, దాదాపు మూడు అడుగుల మంచు పేరుకుపోయింది. గురెజ్‌లోని రోడ్లు పూర్తిగా మూసివేశారు వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. నిజానికి ఇటీవల కశ్మీర్‌లో చాలా ప్రాంతాల్లో హిమపాతం, వర్షాలు నమోదయ్యాయి. అటు మంగళవారం నుంచే మంచు కురుస్తోంది, ముఖ్యంగా పిర్ పంజాల్ కొండలపై కూడా భారీ హిమపాతం నమోదైంది. ఇది ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే స్థితికి దారితీసింది.గురెజ్ లోయ అత్యంత మంచు ప్రభావిత ప్రాంతాల్లో ఒకటి. ఇది పర్వతాల నడుమ ఉన్నందున ఇక్కడ హిమపాతం చాలా తీవ్రంగా ఉంటుంది. గతంలోనూ ఇక్కడ అనేక హిమపాతం ఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో ఇవి భారీగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించాయి. 2017లో జరిగిన హిమపాతంలో కొన్ని ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి, అంతేకాకుండా కొందరు ప్రజలు కూడా మృత్యువాతపడ్డారు. 2020లో కూడా ఇదే విధంగా గురెజ్ ప్రాంతంలో భారీ మంచు తుపాను వచ్చింది. అప్పటికి సైనికులు సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

బండిపోరా సమీపంలోని రాజ్దాన్ పాస్ ప్రాంతం కూడా మంచు తుపాన్లకు ప్రసిద్ధి. ప్రతి ఏడాది శీతాకాలంలో ఇక్కడ రహదారులు మూసివేయాల్సి వస్తుంది. పెద్ద ఎత్తున మంచు పేరుకుపోవడం వల్ల ప్రయాణం అసాధ్యం అవుతుంది. అయితే, ఇది పర్యాటకానికి అనుకూలంగా మారుతుంది. గుల్మార్గ్, దూధ్‌పత్రి, సోనామార్గ్, పహల్గామ్ వంటి ప్రదేశాలు పూర్తిగా మంచుతో కప్పబడి పర్యాటకులతో కళకళలాడుతున్నాయి.

ఈ ప్రాంతాల్లో హిమపాతం సాధారణమైనదే అయినా, కొన్నిసార్లు ఇది విపత్తుగా మారుతుంది. కశ్మీర్‌లో ప్రతిసారీ భారీ మంచు పడినప్పుడు ప్రభుత్వ యంత్రాంగం అత్యవసర నియంత్రణ గదులను సిద్ధం చేస్తుంది. ప్రజలను ముందస్తుగా హెచ్చరించడం, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టడం, సైనికులను అప్రమత్తం చేయడం వంటి చర్యలు తీసుకుంటుంది. ఇక్కడి ప్రజలు శీతాకాలంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. మంచు పేరుకుపోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోతుంది. కొన్ని మారుమూల గ్రామాల్లోని ప్రజలు బహిరంగ ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు కోల్పోతారు. ఎప్పుడైనా హిమపాతం కారణంగా పొంచి ఉన్న ప్రమాదం ఉందని స్థానికులు చెబుతుంటారు.

ప్రస్తుతం జరుగుతున్న హిమపాతం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ఎంత కాలం కొనసాగుతుందో అనేది వాతావరణ పరిస్థితులను బట్టి ఉంటుంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బండిపోరా, గురెజ్, రాజ్దాన్ పాస్ ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కాశ్మీర్‌లో ఈశాన్య ప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రతి ఏడాది ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొంటూ జీవనం కొనసాగిస్తున్నారు.

# వంశీ భార్య కీలక ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ వ్యవహారంలో అరెస్టయి.. జైలులో ఉన్న తన భర్త వల్లభనేని వంశీ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆయన భార్య పంకజ శ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా తన భర్తను అర్థం పర్థం లేకుండా.. కేసుకు సంబంధం లేని ప్రశ్నలతో విసిగించారని ఆందోళన చెందారు. ఆయనను ఆస్తమా సమస్య ఇబ్బంది పెడుతోన్నదని తెలిపారు. వంశీ పడుతోన్న అనారోగ్య సమస్యలను న్యాయమూర్తి ఎదుట విన్నవించడం జరిగిందన్నారు. అయితే తాను తాత్కాలిక న్యాయమూర్తినని.. రెగ్యులర్ న్యాయమూర్తి వచ్చిన తర్వాత మీరు పిటిషన్ వేసుకోవచ్చు అని ఆయన సూచించారని వల్లభనేని వంశీ భార్య పంకజ శ్రీ పేర్కొన్నారు. మూడు రోజులు కోర్టు అనుమతించిన పోలీస్ కస్టడీ తర్వాత మళ్లీ వల్లభనేని వంశీని సబ్ జైలుకు తరలించారన్నారు. కేసుకు సంబంధం లేని ప్రశ్నలకు వంశీని ఇబ్బంది పడుతున్నారని న్యాయవాది తానికొండ చిరంజీవి విమర్శించారు. ఈ కేసులో బలం లేకపోయినా.. అర్థం పర్థం లేని వాదనలు చేస్తున్నారని చెప్పారు. అయితే ఇవి న్యాయస్థానం ముందు నిలిచే కేసులు కావని వంశీ తరపు న్యాయవాది తెలిపారు. మూడు కాదు పది కేసులు అయినా సరే తాము కోర్టు ద్వారానే తేల్చుకుంటామని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని ఆయన గుర్తు చేశారు.



# ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం భేటీ

మొదటిపేజీ తరువాయి

చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హెూటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుందని గుర్తుచేశారు. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి చీఫ్ సెక్రెటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసిందని వివరించారు.

మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# హరీశ్.. మాట్లాడేందుకు సిగ్గుండాలి

మొదటిపేజీ తరువాయి

ఇలాంటి ఘటనలు జరిగితే లోపలికి అనుమతించకుండా నియంత పాలన చేశారు. రూ. 1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టులన్నీ నిరుపయోగంగా మారాయి. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్కేంద్రంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు అక్కడికి వెళ్తున్న రేవంత్‌ను అరెస్టు చేశారు. కాళేశ్వరంలో ఆరుగురు చనిపోతే ఎవరూ సమాధానం చెప్పలేదు. పాలమూరు రంగారెడ్డిలో పంపు కూలి ఆరుగురు చనిపోతే కనీసం స్పష్టత ఇవ్వలేదు. 25 మంది పిల్లలు కేసీఆర్ ఫాంహౌస్ దగ్గర చనిపోతే పట్టించుకున్న నాథుడే లేడు. జగన్‌తో కుమ్మక్కై కృష్ణా జలాల్లో రాష్ట్రానికి అన్యాయం చేశారు. అలాంటి మీరు ఎస్ఎల్‌బీసీ ఘటనపై మాట్లాడడం సిగ్గుచేటు' అని బీఆర్ఎస్ నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మూడు రోజులు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని చెప్పారు. 3 నెలల్లో సొరంగం పనులు తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తొలి అడుగు, ఇల్లంతకుంట, ఫిబ్రవరి 27 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని వెల్జీపురం గ్రామంలో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ఏడు నిరుపేద కుటుంబాలకు సంబంధించిన 266,500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్ల కోమటి శంకర్ ఆధ్వర్యంలో ఎడ్ల బాలయ్యకు 60,000,దేశెట్టి అనూషకు 38,000, ఒరేం భాగ్యలక్ష్మి కి 26,000 ఒరెం అనిల్ కు 40,500, సోమిరెడ్డి భాగ్యరెడ్డికి బి20,000,వంగపల్లి వంశీకి 48,000 బొల్లం పోచయ్యకు 34,000 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండా వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల బాల్ రెడ్డి, బొల్లారం పరుశరాములు, బొజ్జ శ్రీనివాస్ మందాటి బాల్ రెడ్డి, సుధాగోని బాలయ్య, బొల్లారం నాగరాజు, సోమిరెడ్డి అనిల్,మాందాటి వెంకట్ రెడ్డి, వెలిశాల శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



తొలిఅడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చిన్నకోడూరు మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోని పోలింగు కేంద్రంలో ఓటుహక్కును చిన్నకోడూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండం వనిత రవీందర్ రెడ్డిలు వినియోగించుకున్నారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి పౌరులుగా నిలవాలని వారు సందర్భంగా తెలిపారు.

# చిన్నకోడూరు పోలింగ్ వద్ద జోరుగా కాంగ్రెస్ ప్రచారం

- పట్టాభద్రులు కాంగ్రెస్ వైపే
- అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భారీ విజయం ఖాయం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



తొలి అడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 27 : చిన్నకోడూరు మండల కేంద్రం లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ (వూట్కూరి )నరేందర్ రెడ్డి కి మద్దతుగా నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు చిన్నకోడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి మహమ్మద్ షాబోద్దీన్ ల ఆధ్వర్యంలో చిన్నకోడూరు హై స్కూల్ లో 468,469 పోలింగ్ బూతుల వద్ద కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్ట భద్రలు అందరూ కాంగ్రెస్ వైపే వున్నారని అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భారీ మెజార్టీ తో గెలవడం ఖాయమన్నారు కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,%ంఓ% సెల్ కార్యదర్శి జిల్లా పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎం.డి యూసఫ్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ ప్రెసిడెంట్ జయంత్, మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,నాయకులు మిట్టపల్లి కనకరాజు, గుండు వెంకట్, నక్క రాజు, భాస్కర్, తాళ్లపల్లి రాజు,బత్తుల మల్లేశం, రాజవర్ధన్ రెడ్డి, కొమ్ము ఎల్లయ్య, కనకరాజు, దత్తు, విజయ్ రెడ్డి, భాస్కర్, కనకయ్య,షాధుల్లా,తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 01 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గ్రామ, గ్రామాన ఘనంగా నిర్వహించాలి.



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 27 : ఎస్సి వర్గీకరణ పోరాటంలో ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. ఎస్సి వర్గీకరణ పోరులో భాగమై భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వారిని స్మరిస్తూ మార్చి 01న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గ్రామ, గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.

జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఉద్యమ సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. త్యాగాలలో అత్యున్నతమైన త్యాగం ప్రాణత్యాగమే అని, న్యాయం కోసం, పాలకులు ఇచ్చిన మాటను అమలు చేయాలని కోరుతూ తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలి పెట్టి పోరాడుతూనే అమరత్వం పొందిన మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తించి ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారి పోరాట త్యాగాలను గుర్తు చేసుకునేలా నగరం నడిబొడ్డున ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి అమరుల స్థూపాన్ని నిర్మించాలని, వారి స్మృతులకు గుర్తుగా ఒక మ్యూజియంను ఏర్పాటు చేయాలనీ, అలాగే వారి కుటుంబ సభ్యులకు 25 లక్షల నగదు, ఇల్లు, ఒకరి ఉద్యోగాన్ని కేటాయించి వారి సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు రావాలని, తెలంగాణ అమరుల మాదిరిగానే వీరిని గుర్తించి గౌరవించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని, వివిధ కులాలను గ్రూప్ లలో చేర్చే అంశంలో మరియు వివిధ గ్రూప్ లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదని అన్నారు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని అన్నారు.

గ్రూప్ - 1 లో ఉన్న మన్నె ,పంబాల కులాలను గ్రూప్ - 3 లో చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రూప్ - 2 లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని, అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9% రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12% రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11% రిజర్వేషన్ వస్తాయని అన్నారు. కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను ,హేతుబద్ధతను పాటించలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కమిషన్కు మార్చి 10 వరకు గడవు పొడిగించిన నేపథ్యంలో ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించి అన్ని కులాలకు న్యాయం జరిగేలా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.

అమరుల త్యాగ ఫలితంగా, మందకృష్ణ మాదిగ సారథ్యంలో జాతి యావత్తు పోరాటాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలని కోరుతూ భవిషత్ ప్రయాణాన్ని కొనసాగిస్తామని, 30 ఏళ్ల పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు గ్రామ గ్రామాన ఘనమైన నివాళులు అర్పించి మాదిగ వాడల్లో సంస్మరణ సభలు ఏర్పాటు చేసి వారి త్యాగాలను గుర్తుచేస్తూ కీర్తించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంద విభాగాల శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నాగేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, తాళ్లపల్లి ఎల్లస్వామి మాదిగ, కంతి రాము మాదిగ, కందుకూరి వినయ్ టోనీ తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రికి వినతి.

తొలి అడుగు, ఇల్లంతకుంట, ఫిబ్రవరి 27 : సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు పిలుపు మేరకు ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఆనంతారం మాజీ ఎంపిటీసి బట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంతరెడ్డికి పోస్ట్ కార్డుల ద్వారా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ, గత ఎన్నికలలో భాగంగా మేనిపెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారిచేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు బట్టి చంద్రమౌళి, ఎర్రోజు ప్రభాకరా చారి బొల్లం కనుకయ్య, బొల్లవేణి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శమూర్తి రాజేంద్రప్రసాద్

తొలిఅడుగు : భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాధ్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించిన ప్రత్యేక వ్యక్తిత్వం భారత తొలి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ది. ఒక రాష్ట్రపతిగా పక్షపాత ధోరణి లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పిన ఆదర్శనేత ఆయన. 1957లో రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా స్వతంత్రంగా మెలిగి, ప్రధానిని గానీ పార్టీని గానీ రాజ్యాంగ నిర్మాణంలో జోక్యం చేసుకోనీక, తరువాత రాష్ట్రపతులకు ఉదాహరణగా నిలిచారు. ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలుచుకునే డా. రాజేంద్ర ప్రసాద్ (1884 డిసెంబర్ 3 – 1963 ఫిబ్రవరి 28) భారత దేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. 1950 నుండి 1962 వరకు రెండు సార్లు రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించారు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి, భారత జాతీయ కాంగ్రెస్‌లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరారు. మహాత్మాగాంధీ మద్దతు దారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1946 ఎన్నికల తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షులు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన నేత. రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్షియను భాషలలో పండితులు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ (ముస్లిం పండితుడు) దగ్గరకు పంపించబడ్డారు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసారు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నారు. అటు తరువాత విద్యకై పాట్నాలో కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నారు. ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందారు.1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యారు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసారు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. ఆయన మేధాశక్తికి ఒక ఎక్జామినర్ (పరీక్షకుడు) ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాశారు. 1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. బి.ఎల్. ఆ తర్వాత ఎం.ఎల్. పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందారు. అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్నీ నడిపారు. అతడు "ద్వాన్ సమాజం" లో క్రియాశీల సభ్యునిగా సేవలందించారు. అతడు పాట్నా కళాశాలలో1906లో జరిగిన బీహారీ స్టూడెట్స్ కాన్ఫరెన్సు ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఉపాద్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసారు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరారు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించారు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళారు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసారు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందారు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందారు.1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వ విద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింప బడ్డారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలో స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితు డై, 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నారు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాల సమయంలో జాతీయ కాంగ్రెస్ లో చేరారు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసారు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరారు. 1918 లో'సర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. అతడు తన లాభదాయకమైన న్యాయవాద వృత్తిని, అలాగే విశ్వవిద్యాలయంలోని అధ్యాపక వృత్తి విధులను తప్పుకున్నాడు. భారతీయ సాంప్రదాయ విధానాలలో విద్యాభ్యాసం అందిస్తున్న బీహార్ విద్యాపీఠాన్ని 1921లో తన మిత్రబృందంతో కలిసి స్థాపించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా నడిపారు. 1921లో మహాత్మా గాంధీతో ఒకమారు సమావేశం తరువాత, విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశారు. రాజేంద్రప్రసాద్ 1934 అక్టోబరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అలాగే 1939లో, నేతాజీ రాజీనామా చేసిన తరువాత, 1947లో ఇంకోసారి, మొత్తం మూడుసార్లు ఆ పదవిని చేపట్టారు. 1942 ఆగస్టు 8 న క్విట్ ఇండియా సంధర్భంగా అరెస్టు చేసి, బాంకిపూర్ కేంద్ర కారాగానికి తరలించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తర్వాత, 1945, జూన్ 15 న విడిచిపెట్టారు.1946 సెప్టెంబరు 2 న ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 12 మంది మంత్రులను ఎంపిక చేయగా, రాజేంద్ర ప్రసాద్ ఆహారం, వ్యవసాయ శాఖకు మంత్రిగా పనిచేసారు. 1946 డిసెంబరు 11 న రాజ్యాంగ సభకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కృపాలానీ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజీనామా చేసిన తరువాత 1947 నవంబరు 17 న కాంగ్రెస్ అధ్యక్షునిగా భాధ్యతలు స్వీకరించారు.భారత స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత 1950 జనవరి 26 న స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించ బడింది. రాజేంద్ర ప్రసాద్‌ను తొట్టతొలి రాష్ట్రపతిగా ఎన్నుకున్నారు. భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నెహ్రూకు వివిధ సందర్భాలలో సలహాల నిచ్చేవారు."హిందూ కోడ్ బిల్" చట్టం పై వివాదాల తరువాత అతను రాష్ట్ర వ్యవహారాల్లో మరింత చురుకైన పాత్రను పోషించారు. 12 సంవత్సరాల పాటు భారత రాష్ట్రపతిగా సేవలందించి 1962 న పదవీ విరమణ చేశారు.1963 ఫిబ్రవరి 28 న ఆయన రాంరాం అంటూ కన్నుమూశాడు. దేశ్‌రత్న అని పిలువబడిన ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు.

# భారతీయతకు నిలువెత్తు నిదర్శనం సివిరామన్

తొలిఅడుగు : వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్దాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించారు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్న దినాన్ని (నేషనల్ సైన్స్ డేజాతీయ విజ్ఞాన దినోత్సవము) గా భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు.సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నం లోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు.మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ దైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు.అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్, ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. రామన్ నూటికి నూరుపాళ్ళు భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు.

# సంపాదకీయం

పలు ప్రత్యేకతల సమాహారం
మొరార్జీ దేశాయ్ జీవితం


పాశ్చాత్య సాంప్రదాయం ప్రకారం పుట్టిన తేదీన జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ప్రతి ఏడూ అలా పాశ్చాత్య సంస్కృతి ప్రభావాన పుట్టిన తేదీన భారత దేశంలోనూ జన్మదినం సందర్భంగా వేడుకలు జరుపుకోవడం సర్వసాధారణం. అయితే భారత దేశ చరిత్రలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, వివిధ పదవులను అలంకరించి, దాదాపు శత సంవత్సరాలు జీవించిన ఒక గొప్ప నాయకునికి అలాంటి అవకాశం లేకుండా పోయింది. అందుకే ఆ దివంగత గొప్ప నాయకుని జన్మదినం చాలా మందికి గుర్తుండదు. ఆయనే దివంగత భారత ప్రధాని మొరార్జీ దేశాయ్. కారణం ఆయన ఫిబ్రవరి 29వ తేదీన జన్మించడమే. లీపు సంవత్సరము అయితే తప్ప ఆయనది ప్రాతి సంవత్సర జన్మదినం కాకపోవడమే. నాలుగు ఏళ్లకు ఒకసారి మాత్రమే ఫిబ్రవరి 29 రావడం కావడమే. జన్మదిన ప్రత్యేకత లాగే పలు విధ ప్రత్యేకతల సమాహారం మొరార్జీ జీవితం.మొరార్జీ దేశాయ్ పండిన 99 ఏళ్ళ వయసు వరకు జీవించినా, ఫిబ్రవరి 29 న జన్మించి నందున అయన తన జీవిత కాలంలో కేవలం 24 పుట్టిన రోజులను మాత్రమే చూసి, 25వది రావడానికి కొద్ది రోజుల ముందు కన్ను మూశారు. పార్లమెంటులో ఎనిమిది వార్షిక మరియు రెండు మధ్యంతర బడ్జెట్లను ప్రదర్శిస్తూ మొరార్జీ దేశాయ్ ఒక ప్రత్యేకమైన రికార్డును కలిగి ఉన్నారు. 1964 మరియు 1968 లో ఫిబ్రవరి 29 న రెండు కేంద్ర బడ్జెట్లను సమర్పించిన ఆర్థిక మంత్రిగా ఆయనకు ప్రత్యేకమైన ప్రత్యేకత ఉంది, ఇది అయన పుట్టినరోజు కావడం గమనార్హం.దేశంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచిన నేతగా చరిత్రలో మిగిలి పోయారు. అత్యధిక పౌర పురస్కారాలను అందుకున్న ఏకైక భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు. పాకిస్తాన్ సంబంధిత అత్యున్నత పౌర పురస్కారం... నిషానే - ఎ - పాకిస్తాన్ - 1986 లో గెలుచుకున్న ఏకైక భారతీయుడు. 1991లో భారత రత్న పురస్కారం పొందారు. అలా భారత దేశం, పాకిస్తాన్ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలైన భారత రత్న, నిషానే పాకిస్తాన్ లను పొందిన ఏకైక భారతీయుడు మొరార్జీ. మొరార్జీ దేశాయ్ బొంబాయి రాజ్యంలో (ప్రస్తుతం గుజరాత్) బ్లస్టర్ జిల్లాకు చెందిన భదేలీ గ్రామంలో 1896 ఫిబ్రవరి 29 న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ముంబైలోని విల్సన్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత ఆయన గుజరాత్ లో సివిల్ సర్వీసులో చేరారు. 1927-28 గోద్రాలో జరిగిన అల్లర్ల సమయంలో హిందువులపై మెతక వైఖరి అవలంభించాననే అపరాధ భావంతో మే1930న అతను గోద్రా డిప్యూటీ కలెక్టరు ఉద్యోగానికి రాజీనామా చేసారు. మహాత్మాగాంధీ అధ్వర్యంలో జరిగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో చేరారు. భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో అనేక సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు. తన తెలివైన నాయకత్వ నైపుణ్యాల వల్ల స్వాతంత్ర్య సమర యోధులందరికీ అభిమాని అయ్యారు. గుజరాత్ ప్రాంతంలో భారత జాతీయ కాంగ్రెస్‌కు ముఖ్యమైన నాయకుడయ్యారు .1934, 1937 లలో ప్రాంతీయ ఎన్నికలు జరిగినప్పుడు, అతను బొంబాయి ప్రెసిడెన్సీలో వరుసగా రెవెన్యూమంత్రి, హోంమంత్రి బాధ్యతలను చేపట్టారు.1952లో బొంబాయి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నుకో బడ్డారు. బొంబాయి రాష్ట్రం ద్వి భాషా రాష్ట్రంగా ఉండేది. బొంబాయి రాష్ట్రంలో గుజరాత్, మరాఠీ భాషలు మాట్లాడే ప్రజలు ఉండేవారు. ధృఢమైన గంధేయవాదిగా దేశాయ్, ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ సోషలిస్టు విధానాలకు వ్యతిరేకంగా సామాజిక సంప్రదాయ వాదిగా, అనుకూల - వ్యాపార, ఉచిత సంస్థ సంస్కరణలకు అనుకూలంగా ఉన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఎదిగిన దేశాయ్, అవినీతి వ్యతిరేక అంశాలతో తీవ్ర జాతీయ వాదిగా, ప్రధానమంత్రి నెహ్రూ, అయన మిత్రపక్షాలను విభేదించారు. దేశాయ్ ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఉప ప్రధాన మంత్రిగా సేవల నందించారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రభుత్వంలో అనేక కీలక పదవులను చేపట్టారు. బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత హోం మంత్రి, ఆర్థిక మంత్రి, ప్రతిపక్ష నేత పదవులతొ పాటు భారతదేశ 2వ ఉపప్రధాని పదవిని కూడా చేపట్టారు. 1977 మార్చి 24వ తేది మొరార్జీ దేశాయి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1979 జూలై 26 వరకు భారత దేశానికి 4వ ప్రధానిగా తన సేవల నందించారు. భారత రాజకీయ చరిత్రలో 81 సంవత్సరాల వయసులో ప్రధాని పదవిలో ఉన్న నేత. అలాగే కాంగ్రెసేతర ప్రధానిగా పదవి చేపట్టి, 1979 లో ప్రధాని పదవి నుంచి తప్పుకున్నారు. రెండున్నర సంవత్సరాలు (మార్చి 1977 నుండి జూలై 1979 వరకు) మాత్రమే ప్రధానిగా ఉన్నారు. వివాదం లేకుండా ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలు గడిపిన గొప్ప నాయకుడు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన తరువాత, ఆయన ఎప్పుడూ చురుకైన రాజకీయాల వైపు తిరిగి చూడలేదు. మొరార్జీ దేశాయ్ జనతాపార్టీకి 1980 సార్వత్రిక ఎన్నికలలో సీనియర్ రాజకీయ నాయకుడిగా ప్రచారం చేశారు, కాని ఎన్నికలో పోటీ చేయలేదు. అయన "యూరిన్ థెరపీ"ని అభ్యసించే వారు. 1978లో "మూత్ర చికిత్స" దీర్ఘకాలిక అభ్యాసకుడైన దేశాయ్ డేంరాథర్ తో "60 మినిట్స్" కార్యక్రమంలో మాట్లాడుతూ మూత్రం త్రాగడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. వైద్య చికిత్స పొందలేని లక్షల మంది భారతీయులకు మూత్ర చికిత్స అనేది పరిపూర్ణ వైద్య పరిష్కారం అని దేశాయ్ వివరించారు. స్వ మూత్రం తాగడం ద్వారా తన దీర్ఘాయువుని కాగలిగానని చెప్పారు. దీనిని "జీవజలము" అని పిలిచారు. మొరార్జీ దేశాయ్ దృష్టిలో నిజాయితీ అనేది ఒక విశ్వాసం తప్ప అవసరం కాదు. ఎట్టి పరిస్థితుల్లో అయినా ఆయన తాను నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి ఉండేవారు. క్లిష్టమైన సందర్భాల్లో కూడా ఆయన రాజీపడిన దాఖలాలు లేవు. 'జీవితంలో ప్రతి ఒక్కరూ నిజాయితీకి కట్టుబడి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలన్న ధర్మ సూత్రాన్ని' మొరార్జీ దేశాయ్ ఆచరించి చూపించారు. దేశాయ్ 1896 లో జన్మించారు. పదవీ విరమణ తరువాత అయన ముంబైలో నివసించి సంతోషంగా గడిపి, 1995 లో 99 సంవత్సరాల వయసులో మరణించారు. దేశాయ్ తన 100 వ పుట్టిన రోజుకు కొద్ది నెలల వ్యవధిలో 1995 ఏప్రిల్ 10 న కన్ను మూశారు. అత్యధిక కాలం జీవించిన దివంగత భారత ప్రధానిగా పేరు గడించారు.

## స్మార్ట్‌ఫోన్ సర్వీస్ సెంటర్లను మూలంగా మారుస్తున్న శామ్‌సంగ్




తొలిఅడుగు డెస్క్ : శామ్‌సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, తన స్మార్ట్‌ఫోన్ కస్టమర్ సర్వీస్ అనుభవాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడానికి సేవా కేంద్రాలను సమూలంగా పునరుద్ధరిస్తోంది. ప్రీమియం కస్టమర్ కేర్ మీద బలమైన దృష్టి సారించి, అమ్మకాల తర్వాత అత్యుత్తమైన మద్దతుకు శామ్‌సంగ్ నిబద్ధతను బలోపేతం చేస్తూ, సజావు సర్వీస్-టు-సేల్స్ ప్రయాణాన్ని ఏర్పాటు చేయడం ఈ చొరవ లక్ష్యం. యువ మరియు డైనమిక్ కస్టమర్ బేస్ యొక్క అభివృద్ధి చెందుతున్న అంచనాలను తీర్చడానికి, శామ్‌సంగ్ తన సేవా కేంద్రాలను ఇంటిగ్రేటెడ్ ఓమ్ని-ఛానల్ అనుభవానికి అనుగుణంగా పునర్నిర్మించింది. ఈ ఆధునికీకృత కేంద్రాలు, అధునాతన డిజిటలైజ్డ్ ప్రక్రియలతో కూడినవిగా ఉండి, వేగవంతమైన, సమర్థవంతమైన సేవను అందించడానికి రూపొందించబడ్డాయి. వైవిధ్యమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించడమే కాకుండా, ఖచ్చితమైన సమస్యను గుర్తించేందుకు అత్యాధునిక డయాగ్నొస్టిక్ సాధనాలను వినియోగించడం ద్వారా, శామ్‌సంగ్ తన సాంకేతిక అగ్రభాగాన్ని మరింత బలోపేతం చేస్తోంది. అప్‌గ్రేడ్ చేయబడిన సర్వీసు కేంద్రాలు సాంప్రదాయ లేఅవుట్లకు భిన్నంగా, అధునాతన డిజైన్‌తో మరింత సౌకర్యవంతమైన లాంజ్ వంటి వాతావరణాన్ని అందిస్తాయి. ఇందులో అంతర్నిర్మిత వైర్‌లెస్ ఛార్జింగ్ స్టేషన్లు మరియు ఖరీదైన సోఫా-శైలి సీటింగ్ ఉంటాయి, వినియోగదారులు మరింత ఆహ్లాదకరమైన అనుభవాన్ని పొందగలరు. పునఃరూపకల్పన చేసిన గోడలు శామ్‌సంగ్ యొక్క ధరించగలిగిన ఉత్పత్తుల విస్తృత శ్రేణిని హైలైట్ చేస్తాయి, కాగా అల్ట్రా-లార్జ్ డిజిటల్ స్క్రీన్లు తాజా ఉత్పత్తి ఆవిష్కరణలను చూపించి సందర్శకులకు లీనమయ్యే అనుభవాన్ని అందిస్తాయి. కస్టమర్ పరస్పర చర్యలను మెరుగుపరచడానికి, ప్రత్యేక కియోస్క్‌లు సందర్శకులకు ఉత్పత్తి మద్దతు నిపుణులతో కనెక్ట్ అవ్వడానికి, కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలను అన్వేషించడానికి మరియు ప్రత్యేక ఆఫర్లు మరియు తగ్గింపులపై తాజాగా ఉండటానికి వీలు కల్పిస్తాయి. ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ బుకింగ్ వ్యవస్థ వినియోగదారులకు వారి సందర్శనలను ముందుగానే షెడ్యూల్ చేయడానికి వీలు కల్పిస్తుంది, కనీస వేచి ఉండే సమయాలతో ఇబ్బంది లేని అనుభవాన్ని నిర్ధారిస్తుంది. శామ్‌సంగ్ ప్రస్తుతం ఫిజికల్ సర్వీస్ సెంటర్లు, రెసిడెంట్ ఇంజనీర్లు మరియు కలెక్షన్ పాయింట్లతో సహా భారతదేశం అంతటా 3,000కి పైగా సర్వీస్ టచ్ పాయింట్లను నిర్వహిస్తోంది. సర్వీస్ సెంటర్ పునఃరూపకల్పన ప్రారంభించడం కీలక నగరాల్లో దశలవారీగా అమలు చేయబడుతుంది, ఇది దేశవ్యాప్తంగా మెరుగైన కస్టమర్ అనుభవాన్ని నిర్ధారిస్తుంది.

## తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ రెడీ..




తొలిఅడుగు డెస్క్ : బుల్లెట్ రైలు గంటకు 450 కి.మీ వేగంతో నడుస్తుంది. హైపర్‌లూప్‌లోని రైళ్లు ఏకంగా గంటకు 1100 కిలోమీటర్ల వేగంతో నడుస్తాయి. ఇప్పుడు దేశంలోనే తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ పూర్తిగా రెడీ అయింది. దీన్ని ఐఐటీ మద్రాస్ తయారు చేసింది. ఈ ట్రాక్ పొడవు 410 మీటర్లు. దీన్ని ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌లోనే నిర్మించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి భారత రైల్వేశాఖ ఆర్థిక సహాయం అందించింది. ఐఐటీ మద్రాస్ విద్యార్థులు 'ఆవిష్కార్ హైపర్‌లూప్' పేరుతో ఒక బృందంగా ఏర్పడి ఈ హైపర్ లూప్ ట్రాక్‌ను తయారు చేశారు. ఇందులో 11 కోర్సులకు చెందిన 76 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ హైపర్‌లూప్ ట్రాక్‌పై త్వరలో ట్రయల్ రన్‌లు ప్రారంభమవుతాయి. ఈ ట్రయల్స్ సక్సెస్ అయితే ఈ అత్యాధునిక ప్రజా రవాణా వ్యవస్థను మనదేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున వినియోగంలోకి తీసుకురావచ్చు. 'హైపర్ లూప్' అంటే ప్రత్యేకమైన వాక్యూమ్ ట్యూబ్. ఈ ట్యూబ్‌లో ప్రత్యేకమైన రైల్వే ట్రాక్ ఉంటుంది. "హైపర్‌లూప్ ట్యూబ్‌లోని 'లూప్' అంటే అత్యల్ప గాలి పీడనంతో కూడిన ట్యూబ్. పాడ్ అనే మరో భాగం కూడా ఇందులో ఉంటుంది. ఇది రైలు బోగీ లాంటి వాహనం. టెర్మినల్ అంటే హైపర్‌లూప్ బోగీలు ఆగే ప్రదేశం. హైపర్ లూప్ ట్రాక్‌పై నుంచి అధిక వేగంతో రైలు దూసుకుపోతుంది. దీనివల్ల ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా రైళ్లను నడిపే అవకాశం కలుగుతుంది. ఫలితంగా ప్రయాణికులకు ఎంతో సమయం ఆదా అవుతుంది. రైలు వేగం పెరుగుతుంది. అతి తక్కువ సమయంలోనే గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. ఢిల్లీ నుంచి ముంబైకి, ముంబై నుంచి పూణేకు, హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం అరగంటలోనే మనం చేరుకోవచ్చు. వాక్యూమ్ ట్యూబ్‌లో ప్రయాణం జరగడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా తగ్గిపోతాయి. ఈ వాక్యూమ్ ట్యూబ్‌లోని రైలులో ప్రయాణించే వారి కోసం ఆక్సిజన్ వసతి, వెంటిలేషన్ సౌకర్యం ఉంటాయి. కాబట్టి ఇందులో సేఫ్‌గా ప్రయాణించొచ్చు. దేశంలోనే తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ వీడియోను తాజాగా భారతదేశ రైల్వే మంత్రిత్వ శాఖ ఎక్స్ వేదికగా విడుదల చేసింది.

## బంగారానికి అధిక ధరల దెబ్బ సగానికి తగ్గిన దిగుమతులు..!



తొలిఅడుగు డెస్క్ : పేద, సామాన్యులకు బంగారం ధరలు అందుబాటులో లేకుండా పోవడంతో పసిడికి డిమాండ్ పడిపోతోంది. దీంతో దిగుమతులు సగానికి తగ్గనున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో బంగారం దిగుమతులు 15 టన్నులకు పరిమితం కానుందని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఏడాది క్రితం నాటి దిగుమతులతో పోల్చితే 85 శాతం క్షీణించి.. 20 ఏళ్ల నాటి కనిష్ట స్థాయికి పడిపోవచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది జనవరిలోని 30-35 టన్నుల దిగుమతులతో పోల్చితే దాదాపుగా సగానికి క్షీణించొచ్చని విశ్లేషించింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో సోమవారం ఔన్స్ ధర రికార్డ్ స్థాయిలో 2,956 డాలర్లకు ఎగిసింది. అధిక ధరల కారణంగా డిమాండ్ భారీగా తగ్గింది. అమెరికా వాణిజ్య సుంకాల దాడికి తోడు ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక ఆందోళనలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ భారీగా క్షీణించి పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. 2025 జనవరిలో బంగారం దిగుమతులు 30-35 టన్నులకు పడిపోయి.. ఆరు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత నెలలో డిమాండ్ మరింత సన్నగిల్లిందని రిద్దిసిద్ధి బులియన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీరాజ్ కొఠారి పేర్కొన్నారు. దేశీయంగా డిమాండ్ తక్కువగా ఉండటం, రికార్డు స్థాయిలో పెరిగిన ధరల కారణంగా ఈ నెలలో బంగారం దిగుమతులు 50 శాతం తగ్గొచ్చన్నారు. దేశంలో వివాహాల సీజన్ కొనసాగుతున్నప్పటికీ డిమాండ్ తక్కువగానే ఉందన్నారు. ధరలు పెరగక ముందు కొన్ని బ్యాంక్‌లు దిగుమతి చేసుకున్న బంగారాన్ని తిరిగి అమెరికాకు పంపిస్తున్నాయన్నారు. దీంతో అధిక రాబడులను పొందుతున్నాయన్నారు.





# పిల్లలు హైట్ పెరగట్లేదా..



తొలిఅడుగు, ఆరోగ్యం : తమ పిల్లలు ఎత్తు పెరగకపోతే అది తమ జీన్స్ కారణంగా అని కొందరు భావిస్తుంటారు. కానీ, ఇది అన్ని సార్లు నిజం కాదు. పిల్లలకు సరైన వ్యాయామం, పోషకాహారం అందితే మగపిల్లలైతే తండ్రికన్నా, ఆడపిల్లలైతే తల్లి కన్నా ఎత్తు పెరిగే అవకాశాలు చాలానే ఉంటాయి. మీ పిల్లలకు ఏం తినిపిస్తున్నారు. వారు రోజంతా ఎలాంటి ఆటలు ఆడుతున్నారు. లేదా తరగతి గదికే పరిమితమవుతున్నారా అనే విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. పిల్లలు సరైన ఎత్తు లేకపోవడం ఎన్నో అనర్ధాలకు దారితీస్తుంది. తరగతిలో వీరి వయసున్న వారితో పోల్చుకుని వారు ఆత్మనూన్యతకు గురవుతుంటారు. పెద్దయ్యాక కూడా నలుగురిలో కాన్ఫిడెంట్ గా ఉండలేరు. వీటికన్నా కూడా చిన్న వయసులోనే వారి ఎత్తు విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అందుకే మీ పిల్లల హైట్ ను లైట్ తీసుకోకుండా ఇప్పుడే ఈ ప్రయత్నాలు మొదలుపెట్టండి. పిల్లలు ఎత్తు పెరగాలంటే స్ట్రెచింగ్ వ్యాయామాలు ఎంతగానో పనిచేస్తాయి. పూర్వం పెద్దవాళ్లు కూడా నిటారుగా నిల్చుని కాలి బొటని వేలిని వంగి అందుకునే టెక్నిక్స్ నేర్పేవారు. కొందరు ఇంట్లోని ధూలానికి వేళ్లాడేవారు. నిజానికి ఇవన్నీ ఎంతో గొప్పగా పనిచేస్తాయి. పిల్లలు ఎత్తు పెరగడంలో ఈ స్ట్రెచింగ్ వ్యాయామాలు కచ్చితంగా చేయించండి. ఇవి వారి శరీరాన్ని కుంచించుకుపోకుండా సాగేలా చేస్తాయి. మీ పిల్లలకు వీకెండ్ లో చిన్న చిన్న యోగాసనాలు నేర్పండి వాటిని రోజూ ట్రై చేసేలా ప్రోత్సహించండి. సూర్య నమస్కారాలు, పాద పశ్చిమోత్తాసనం, చ్రకాసనం వంటివి పిల్లల కండరాలపై ఒత్తిడి పెంచి వేగంగా ఎత్తుపెరిగేలా చేస్తాయి. ఇందుకు సంబంధించిన ఆసనాలు వీడయోల రూపంలోనూ లభిస్తాయి. కాబట్టి ఎవ్వరైనా ట్రై చేయవచ్చు. పిల్లలు ఎంత వయసొచ్చినా ఎత్తు పెరగలేకపోతుంటే వారికి చిన్న ప్రయత్నంగా ఈత నేర్పండి. కండరాలను బలంగా చేసి స్ట్రెచ్ చేయగలిగే శక్తి ఈతకు ఉంది. ఇదొక్కటి చేయగలిగినా వారు కచ్చితంగా ఎత్తు పెరుగుతారు. ఈత అనేది వారికి ఆకలిని పెంచి మంచి బరువు, ఆరోగ్యాన్ని అందించడంలోనూ ఉపయోగపడుతుంది. ఇంకా దీని వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. పిల్లలో ఎదుగుదలకు ఉపయోగపడే గ్రోత్ హార్మోన్ రాత్రి వేళల్లోనే విడుదలవుతుంది. పిల్లలు సమయానికి నిద్రపోకుండా టీవీ, ఫోన్ల వంటివి వాడుతూ ఉంటే ఇది పనిచేయదు. అందుకే వారు వేళకు తిని వేళకు పడుకునేలా పేరెంట్స్ చూసుకోవాలి. ఎత్తు సరైన విధంగా ఉండాలంటే పిల్లలకు మంచి పోషకాహారం అవసరం ఎంతో ఉంది. అందుకే వారికి విటమిన్ డి ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినిపించండి. చేపలు, గుడ్లు, పుట్టగొడుగుల్లో విటమిన్ డి అధికంగా లభిస్తుంది. వీటితో పాటు తాజా ఆకుకూరలు, పండ్లను అందివ్వాలి.

# ఈ ఆకులు రోజూ పొద్దున్నే ఖాళీ కడుపుతో తిన్నారంటే..



తొలిఅడుగు, ఆరోగ్యం : శీతాకాలం ముగిసి వేసవి కాలం ప్రారంభముతోంది. అధిక వేడి కారణంగా ఆరోగ్య సంబంధిత సమస్యలు పెరుగుతాయి. కాబట్టి ఇలాంటి సమయాల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో అలెర్జీ సమస్యలు కూడా పెరుగుతాయి. ఇంట్లోనే కొన్ని నివారణల ద్వారా శరీరాన్ని వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అందుకు మీ రోజువారీ ఆహారంలో పుదీనా చేర్చుకోవాలని చెబుతున్నారు. తద్వారా ఈ రకమైన సమస్యలన్నీ నివారించవచ్చుట. పుదీనాలోని ఔషధగుణాల కారణంగా పురాతన కాలం నుంచి ఆయుర్వేధంలో దీనిని ఉపయోగిస్తున్నారు. దీని ముఖ్యమైన ఔషధ గుణాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. పుదీనా ఆరోగ్యకరమైన మూలిక. దీన్ని వాడటం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పుదీనా ఆకులలో పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయి. పుదీనా ఆకులలో ఉండే పోషకాలు కొవ్వు స్థాయిలను తగ్గిస్తాయి. దీని రసం చేదుగా ఉన్నప్పటికీ అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయి. మీరు దీని రసం తాగలేకపోతే, రెండు, మూడు తాజా పుదీనా ఆకులను నమిలి తినవచ్చు. సాధారణంగా పుదీనా ఆకులను రోజుకు రెండుసార్లు తింటే సరిపోతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉండి, గ్యాస్, కడుపు నొప్పితో బాధపడేవారికి పుదీనా ఆకులు సంజీవనిగా పనిచేస్తాయి. ఈ ఆకులలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పుదీనా ఆకులు అమ్మాయిల్లో వచ్చే పీరియడ్స్ సమస్యలకు, కడుపు నొప్పి, మంట, వెన్నునొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. శరీరానికి విశ్రాంతిని ఇస్తాయి. నోటి నుండి ఎప్పుడూ దుర్వాసన వస్తుంటే, పుదీనా ఆకులు ఈ సమస్యకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. ఈ ఆకులను రోజూ తీసుకోవడం వల్ల నోటిలోని క్రిములు నశిస్తాయి. దుర్వాసన రాదు. పుదీనా మార్కెట్లలో దొరుకుతుంది. అలాగే ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. కాబట్టి ప్రతి ఉదయం మూడు లేదా నాలుగు తాజా పుదీనా ఆకులను నమిలితే ఆరోగ్య సమస్యలు మీకు దూరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

# అరటిపండు తింటే బరువు తగ్గుతారా?



తొలిఅడుగు, ఆరోగ్యం :సీజన్ తో సంబంధం లేకుండా అన్ని సీజన్లో లభించే ఏకైక పండు అరటిపండు. ఈ అరటి పండును చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడి తింటూ ఉంటారు. అయితే ఈ అరటి పండు ని కొంతమంది ఎప్పుడో ఒకసారి తింటే మరి కొందరు మాత్రం తరచుగా తింటూ ఉంటారు. అరటి పండును ఉపయోగించి చాలా రకాల స్వీట్లు కూడా తయారు చేస్తూ ఉంటారు. జ్యూస్, స్మూతీలు, స్వీట్స్, షేక్స్ వంటివి తయారు చేస్తారు. ఇందులో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. అరటిపండులో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది చాలా రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుందట. అలాగే అరటిలో సహజ చక్కెర అధికంగా ఉంటుందట. కాబట్టి రోజు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా మెగ్నీషియం, విటమిన్ బి6, ఫాస్పరస్ వంటి విటమిన్లు, ఖనిజాల గని అని చెబుతున్నారు. అరటిపండు తినడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుందట. అరటిపండు తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుందట. అరటి పండులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయట. అలాగే ధమనులలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి బయటకు పంపడంలో సహాయపడుతుందట. అరటిపండు తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుందని చెబుతున్నారు. అరటిపండ్లలో కాల్షియం, మెగ్నీషియం లభిస్తాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయట. దీన్ని తినడం వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని, ఎముకల బలం కోసం రోజుకి కనీసం ఒక అరటిపండు తినాలని చెబుతున్నారు. అలాగే అరటిపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుందట. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుందట. ఇందులో పెక్టిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందట. అలాగే మలబద్ధకాన్ని కూడా నివారిస్తుందట. సాధారణంగా బరువు తగ్గాలనుకునేవారికి అరటిపండు బెస్ట్ ఆప్షన్ అని చెప్పాలి. రోజూ అరటిపండు మితంగా తింటే బరువు తగ్గవచ్చుట. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల ఆకలి అదుపులో ఉంటుందట. కేలరీల సంఖ్య కూడా తక్కువగా ఉంటుందట. అరటిపండులో సహజ తీపి ఉంటుంది. ఇది తినడం వల్ల సహజ తీపి తినాలనే కోరిక ఉండదట. రోజు బ్రేక్ ఫాస్ట్ తర్వాత దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు మీ శరీరానికి అందుతాయట. అలాగే వ్యాయామానికి ముందు అరటిపండు తినడం మంచిదని చెబుతున్నారు. అరటిపండు తినడం వల్ల తక్షణ శక్తి లభింస్తుందట. రోజుకి ఒక అరటిపండు తింటే సరిపోతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు..

# పచ్చిబఠానీలు ప్రయోజనాలు



తొలిఅడుగు, ఆరోగ్యం : పచ్చి బఠానీలు పోషకాలకు నిలయం. ఇందులో విటమిన్ సి, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. బఠానీలలో కరిగే ఫైబర్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని సాధారణీకరిస్తుంది. తద్వారా మీరు గుండె సంబంధిత వ్యాధులను నివారించవచ్చు. పచ్చి బఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణవాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి.బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ నుంచి రక్షణనిస్తాయి. బఠాణీల్లో ఉన్న యాంటీబాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలు శరీరంలో చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తాయి. పచ్చి బఠానీలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అలసట, బలహీనత, అనేక సమస్యలు వస్తాయి. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో పచ్చి బఠానీలతో తయారు చేసిన వంటకాలను తప్పనిసరిగా చేర్చుకోవాలి. ఇది శాఖాహారులకు ఇనుము మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు సహాయపడుతుంది. శీతాకాలంలో బరువు తగ్గడం చాలా కష్టంగా అనిపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు పచ్చి బఠానీలను మీ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. దీనిలో తగినంత పరిమాణంలో ప్రోటీన్ లభిస్తుంది. ఇది కాకుండా, పచ్చి బఠానీలలో ఇనుము, ఫోలేట్, విటమిన్ ఎ, భాస్వరం కూడా ఉంటాయి. ఇది కండరాల బలాన్ని ప్రోత్సహిస్తుంది.

# కుందనపు బొమ్మలా మెరిసిన అందాల హెబ్బా పటేల్..



తొలిఅడుగు, సినిమా : కుమారి 21 ఎఫ్ సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది అందాల భామ హెబ్బా పటేల్. సుకుమార్ రైటింగ్స్ పై తెరకెక్కిన ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది ఈ వయ్యారి. కుమారి 21 ఎఫ్ సినిమా తర్వాత చాలా మంది కుర్రాళ్ళు హెబ్బా పటేల్ కోసం గూగుల్ ను గాలించారు. అలాగే ఈ బ్యూటీకి క్రేజీ ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. కానీ స్టార్ డమ్ తెచ్చుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ కుమారి 21 ఎఫ్ లాంటి హిట్ మాత్రం అందుకోలేకపోయింది. ఆతర్వాత మెల్లగా ఆఫర్స్ తగ్గుతూ వచ్చాయి ఈ అమ్మడికి. దాంతో సెకండ్ హీరోయిన్ గా కూడా చేసింది. అయినా పెద్దగా గుర్తింపు రాలేదు. చివరకు స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ లో నటించి మెప్పించింది. అయినా కూడా అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు ఈ భామ. ఇక ఇప్పుడు సోషల్ మీడియాతో బిజీగా ఉంది. రెగ్యులర్ గ క్రేజీ ఫోటోలు షేర్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాతో ఎక్కువగా అభిమానులతో టచ్ లో ఉంటుంది.

# కుబేర తెలిపైన ఎత్తుగడ




తొలిఅడుగు, సినిమా : అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూసిన కుబేర విడుదల తేదీ వచ్చేసింది. జూన్ 20 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నట్టు టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఇందులో మెయిన్ హీరో ధనుష్ అయినప్పటికీ పాత్ర పరంగా నాగార్జునకు సైతం చాలా ప్రాధాన్యం ఉండటంతో దీన్నీ మల్టీ స్టారర్ గానే పరిగణించాలి. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మనీ క్రైమ్ డ్రామాలో రష్మిక మందన్న హీరోయిన్ కాగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నాడు. కాంబినేషన్ల పరంగా ఈ సినిమాకు చాలా ప్రత్యేకతలున్నాయి.వేసవి సీజన్ ముగింపులో జూన్ చాలా కీలకం. ఇప్పటిదాకా ఏ పెద్ద సినిమా ఆ నెలను లాక్ చేసుకోలేదు. చిరంజీవి విశ్వంభరని అనుకున్నారు కానీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. షూటింగ్ పూర్తయ్యి గుమ్మడికాయ కొట్టేదాకా డేట్ ఆశించలేం. రవితేజ మాస్ జాతర సైతం ఇలాంటి మీమాంసనే ఎదురుకుంటోంది. జూన్ 5 కమల్ హాసన్ తగ్ లైఫ్ ఒక్కటే ఇప్పటిదాకా అఫీషియల్ గా అనౌన్స్ చేసుకున్న ప్యాన్ ఇండియా మూవీ. ఆ తర్వాతి వారం ఖాళీగానే ఉంది. జూన్ చివరి వారం సైతం ఎవరూ ఎంచుకోలేదు. సో కుబేర కనక పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే ఓపెనింగ్స్ తో పాటు మంచి రన్ పుష్కలంగా దక్కుతుంది. ఇంకో ఇంకో కారణం కూడా ఉంది. ధనుష్ నటించి దర్శకత్వం వహించిన ఇడ్లి కడాయ్ ఏప్రిల్ 10 రావాలి. ఒకవేళ పోస్ట్ పోన్ అయ్యే పక్షంలో మే అనుకుంటున్నారు. అదే జరిగితే తన రెండు సినిమాల మధ్య కనీసం నెల రోజుల పైన గ్యాప్ లేకపోతే థియేటర్స్ పరంగా ఇబ్బంది వస్తుందని భావించి కుబేర నిర్మాతలకు ఆ మేరకు సూచనలు చేశాడట.

# తెలుగు ఛావాకు కనెక్ట్ అవుతారా!




తొలిఅడుగు, సినిమా బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సునామిలా విరుచుకుపడిన చావా ఇప్పటికే మూడు వందల కోట్ల మార్కుని దాటేసి అయిదు వందల వైపు పరుగులు పెడుతోంది. ఇంకో వారంలోపే ఆ లాంఛనం పూర్తయ్యేలా ఉంది. అయితే దీని డబ్బింగ్ వెర్షన్ల కోసం ప్రేక్షకుల నుంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఇప్పటిదాకా ఆ దిశగా నిర్మాణ సంస్థ చొరవ తీసుకోకపోవడం అసంతృప్తిని కలిగించింది. ఫైనల్ గా వాళ్ళ కోరికను తీరుస్తూ మార్చి 7 తెలుగు డబ్బింగ్ ని గీతా ఆర్ట్స్ ద్వారా రిలీజ్ చేయబోతున్నట్టు సమాచారం. గతంలో కాంతారని పంపిణి చేసింది ఈ సంస్థే. కాబట్టి థియేటర్ కౌంట్ పరంగా మంచి నెంబర్ దక్కబోతోంది.మూడో వారంలో అనువాదమంటే వసూళ్లు మరీ భారీగా ఆశించలేం కానీ ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి. ఎందుకంటే గతంలో ఇలాంటి హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ లో వచ్చిన టాలీవుడ్ స్ట్రెయిట్ సినిమాలు సైరా, గౌతమిపుత్ర శాతకర్ణి, రుద్రమదేవి లాంటివి విజయం సాధించాయి కానీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాదు. పైగా అవి తెలుగు వీరుల గాథలే అయినా మన పబ్లిక్ కి అంతగా ఎక్కలేదు. మరి మరాఠా వీరుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ కథని చూస్తారా అంటే చెప్పలేం. ఇప్పటికే ఒరిజినల్ వెర్షన్ తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఆడింది. కీలక కేంద్రాల్లో పెద్ద ఎత్తున కలెక్షన్లు వచ్చాయి. చావా తెలుగు వెర్షన్ కు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. సోషల్ మీడియాలో జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెబుతాడనే పుకారు పుట్టినది కానీ అందులో ఏ మాత్రం నిజం లేదు. కాకపోతే రష్మిక మందన్న స్వంతంగా చెప్పుకుంటుందో లేదో చూడాలి.

# రజనీకాంత్ 'కూలీ'లో పూజా హెగ్డే.. ఫస్ట్ లుక్ రిలీజ్



తొలిఅడుగు, సినిమా : తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ తన అప్‌కమింగ్ సినిమాలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. ఇప్పటికే జైలర్ 2 అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తలైవా మరోవైపు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో, సాంగ్ ఆకట్టుకుంటున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇక ఈ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది.






# శుభ్‌మన్ టాప్ ర్యాంక్ పదిలం



తొలిఅడుగు, : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) బుధవారం తాజాగా ప్రకటించిన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. గిల్ 817 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బాబర్ ఆజమ్ (పాకిస్థాన్) రెండో ర్యాంక్‌ను కాపాడుకున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మమూడో ర్యాంక్‌కు ఢోకా లేకుండా పోయింది. అతను మూడో స్థానంలో ఉన్నాడు. సౌతాఫ్రికా విధ్వంసక బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ నాలుగో ర్యాంక్‌లో నిలిచాడు. ఇక టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఒక ర్యాంక్‌ను మెరుగుపరుచుకుని తిరిగిటాప్5లో చోటు సంపాదించాడు. పాక్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో కోహ్లి అజేయ శతకంతో రాణించిన సంగతి తెలిసిందే. దీంతో కోహ్లి ఐదో ర్యాంక్‌కు దూసుకొచ్చాడు. డారిల్ మిఛెల్ (న్యూజిలాండ్), హ్యారి టెక్టర్ (ఐర్లాండ్), అసలంక (శ్రీలంక), శ్రేయస్ అయ్యర్ (భారత్), షాయ్ హోప్ (విండీస్) టాప్10లో చోటు కాపాడుకున్నారు. బౌలింగ్ విభాగంలో శ్రీలంక బౌలర్ మహీశ్ తీక్షణ టాప్ ర్యాంక్‌ను కాపాడుకున్నాడు. రషీద్ ఖాన్ (అఫ్గాన్) రెండో ర్యాంక్‌లో నిలిచాడు.భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ మూడో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు.

# యుపిపై ముంబయి ఘన విజయం మహిళల ప్రిమియర్ లీగ్



తొలిఅడుగు, : మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో ముంబయి ఇండియన్స్ మరో విజయాన్ని సొంతం చేసుకుంది. చిన్నస్వామి స్టేడియంలో యుపి వారియర్స్‌తో బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబయి జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ముంబయి ఆల్‌రౌండర్ స్కీవర్ బ్రంట్ మూడు వికెట్లు తీసి యుపి కట్టడి చేయడంతోపాటు 75పరుగులు చేసి ముంబయి గెలుపులో కీలకపాత్ర పోషించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యుపి వారియర్స్‌ను ముంబయి బౌలర్లు కట్టడి చేశారు. ముఖ్యంగా స్కీవర్ బ్రంట్(3/18)కి తోడు ఇస్మాయిల్(2/33), సంస్కృతి గుప్తా(2/11) బౌలింగ్‌లో చెలరేగారు. దీంతో యుపి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 142 పరుగులు మాత్రమే చేయగలిగింది. యుపి ఇన్నింగ్స్‌లో గ్రేస్ హ్యారిస్(45) టాప్ స్కోరర్‌గా నిలువగా.. వృంద దినేశ్(33) ఓ మోస్తరు స్కోర్ చేసింది. శ్వేతా సెహ్రావత్ (19), ఉమా ఛెత్రీ (13 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. కిరణ్ నవ్‌గిరే (1), కెప్టెన్ దీప్తి శర్మ (4), తహ్లియా మెక్‌గ్రాత్ (1), చిన్నెల్ హెన్రీ (7), సోఫీ ఎక్లెస్టోన్ (6) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. సైమా ఠాకోర్ డకౌట్ కాగా.. క్రాంతి గౌడ్ (5) అజేయంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో యూపీ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగిందంటే గ్రేస్ హ్యారిస్, వృంద దినేశ్ చలువే. ఈ ఇద్దరు రెండో వికెట్‌కు 79 పరుగులు జోడించారు. వీరిద్దరు క్రీజ్‌లో ఉండగా.. యుపి భారీ స్కోర్ చేసేలా కనిపించింది. అయితే స్వల్ప వ్యవధిలో వీరు ఔట్ కావడంతో యూపీ ఇన్నింగ్స్ పతనం మొదలైంది. మధ్యలో శ్వేతా సెహ్రావత్, ఉమా ఛెత్రీ కొద్ది సేపు నిలకడగా బ్యాటింగ్ చేయడంతో యూపీ 100 పరుగుల మార్కును దాటగలిగింది.

# ఓదార్పు దక్కేదెవరికో?





తొలిఅడుగు, : ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా గురువారం జరిగే గ్రూప్‌ఎ మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది. ఇరు జట్లు ఇప్పటికే సెమీ ఫైనల్ రేసు నుంచి వైదొలిగాయి. భారత్,న్యూజిలాండ్ జట్ల చేతుల్లో ఓటమి పాలు కావడంతో ఇరు జట్ల ఇప్పటికే నాకౌట్‌కు దూరమయ్యాయి. దీంతో కనీసం చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి కాస్తయిన పరువును దక్కించుకోవాలని భావిస్తున్నాయి. చిరకాల ప్రత్యర్థి భారత్‌తో జరిగిన కిందటి మ్యాచ్‌లో పాక్ ఘోర పరాజయం చవిచూసింది. ఈ ఓటమితో పాక్ ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతిన్నది. బంగ్లాదేశ్ కూడా చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో కంగుతిన్నది. అంతకుముందు భారత్‌తో జరిగిన పోరులోనూ బంగ్లాదేశ్‌కు ఓటమి ఎదురైంది. వరుసగా రెండు మ్యాచుల్లో ఓడడంతో పాక్, బంగ్లా సెమీస్ ఆశలకు తెరపడింది. ఈ గ్రూపు నుంచి భారత్, న్యూజిలాండ్ టీమ్‌లు ఇప్పటికే సెమీస్ బెర్త్‌లను దక్కించుకున్నాయి. కాగా, బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే లక్షంతో పాక్ ఉంది. వరుస ఓటములతో పాకిస్థాన్‌పై విమర్శల వర్షం కురుస్తోంది. ఈ పరిస్థితుల్లో బంగ్లాపై గెలిచి కాస్తయినా ఊరట పొందాలనే లక్షంతో ఉంది. బ్యాటింగ్ వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. కీలక ఆటగాళ్లు తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచలేక పోతున్నారు. బాబర్ ఆజమ్, సౌద్ షకిల్, కెప్టెన్ రిజ్వాన్, సల్మాన్ ఆఘా, తయ్యబ్ తాహిర్, ఖుష్‌దిల్ షా వంటి ప్రతిభావంతులైన క్రికెటర్లు జట్టులో ఉన్నారు. అయినా పాక్‌కు వరుస ఓటములు తప్పడం లేదు. ఇలాంటి స్థితిలో బంగ్లాతో పోరు పాక్‌కు సవాల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో కూడా ఓడితే విమర్శలు మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో పాక్ ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగానే ఉన్నా పాక్‌కు ఏదీ కలిసి రావడం లేదు. ఈ మ్యాచ్‌లోనైనా ఆటగాళ్లు సమష్టిగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. అప్పుడే పాక్‌కు గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి.

# ఛాంపియన్స్ ట్రోఫీలో చరిత్ర సృష్టించిన ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్!



తొలిఅడుగు, : ఆఫ్ఘనిస్థాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ ఇబ్రహీం జద్రాన్ తన తుఫాను బ్యాటింగ్‌తో ఛాంపియన్స్ ట్రోఫీ రికార్డులను ధ్వంసం చేశాడు. జద్రాన్ పేలుడు బ్యాటింగ్ ముందు ఇంగ్లీష్ జట్టు బౌలింగ్ అటాక్ తేలిపోయింది. లాహెూర్‌లోని గడాఫీ స్టేడియంలో జద్రాన్ ఫోర్లు, సిక్సర్లు బాదాడు. ఆఫ్ఘన్ బ్యాట్స్‌మెన్ 146 బంతుల్లో 177 పరుగుల చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 12 ఫోర్లు, ఆరు సిక్సర్లు కొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన బ్యాట్స్‌మెన్‌గా జద్రాన్ నిలిచాడు. దీంతో వన్డేల్లో ఆఫ్ఘనిస్థాన్ తరపున అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన బ్యాట్స్‌మెన్‌గా కూడా జద్రాన్ నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇబ్రహీం జద్రాన్ తన తుఫాను బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ ఓపెనర్ 177 పరుగులతో తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ ప్రతి బౌలర్‌ను చిత్తు చేశాడు. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన రికార్డు జద్రాన్ పేరిట నమోదైంది. నాలుగు రోజుల క్రితం బెన్ డకెట్ నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో డకెట్ 165 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

ఆఫ్ఘనిస్థాన్ తరపున వన్డే క్రికెట్‌లో అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన రికార్డు కూడా ఇబ్రహీం జద్రాన్ పేరిట నమోదైంది. 2022లో తన రికార్డును తానే బద్దలు కొట్టాడు. జద్రాన్ 2022లో శ్రీలంకపై 162 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. జద్రాన్ ప్రత్యేకంగా గడ్డాఫీ స్టేడియంలో జోఫ్రా ఆర్చర్‌ను లక్ష్యంగా చేసుకున్నాడు. ఆర్చర్‌పై ఇన్నింగ్స్ 45వ ఓవర్‌లో జద్రాన్ మూడు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టి ఓవర్‌లో 20 పరుగులు చేశాడు. అదే సమయంలో జో రూట్ కూడా పరుగులు ఇచ్చాడు. అతని ఓవర్‌లో 23 పరుగులు వచ్చాయి. ఈ మ్యాచ్‌లో ఆఫ్ఘన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 325 పరుగులు సాధించింది. ఇబ్రహీం జద్రాన్ పాక్ గడ్డపై వన్డే క్రికెట్‌లో నాలుగో అత్యధిక ఇన్నింగ్స్ స్కోరు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. 1996లో 188 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడిన గ్యారీ కిర్‌స్టన్ పేరిట పాకిస్థాన్‌లో అతిపెద్ద ఇన్నింగ్స్‌లు ఆడిన రికార్డు. ఇదే సమయంలో ఈ జాబితాలో వివ్ రిచర్డ్స్ ఇన్నింగ్స్ 181 పరుగులతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఫఖర్ జమాన్ 2023లో 180 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ ఇవే.. కోహ్లీ ఎన్నో ర్యాంక్‌లో ఉన్నాడంటే?

తొలిఅడుగు, : ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా అద్భుత ఫామ్‌లో కనపడుతోంది. పాకిస్థాన్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరిన భారత జట్టుకు మరింత బలంగా విరాట్ కోహ్లీ కూడా ఫామ్‌లోకి వచ్చాడు. పాకిస్థాన్‌పై అద్భుత సెంచరీతో విరాట్ కోహ్లీ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కూడా దూసుకెళ్లాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందు విరాట్ కోహ్లీ ఫామ్‌పై అనేక ప్రశ్నలు తలెత్తాయి. బంగ్లాదేశ్‌తో ఆడిన తొలి మ్యాచ్‌లో కోహ్లీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. అయితేపాకిస్తాన్‌పై విరాట్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 51వ వన్డే సెంచరీని నమోదు చేశాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో కోహ్లీ తన బ్యాటింగ్ స్థానాలను మెరుగుపర్చుకున్నాడు. ర్యాంకింగ్స్‌లో కోహ్లీ ఒక్క స్థానం ఎగబాకాడు. 743 రేటింగ్ పాయింట్లతో కోహ్లీ ఐదో స్థానానికి చేరుకున్నాడు. శుభమన్ గిల్ ఇటీవలి ఫామ్ చాలా అద్భుతంగా ఉంది. గిల్ ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు చేస్తున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ అద్భుత సెంచరీ సాధించాడు. పాకిస్థాన్‌పై గిల్ 46 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుతం ఐసీసీ వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ 817 రేటింగ్ పాయింట్లతో మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. పాకిస్థాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ 770 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో పాటు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 757 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ హెన్రిచ్ క్లాసెన్ 749 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. శ్రేయాస్ అయ్యర్ కూడా టాప్ 10లో ఉన్నాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 9వ స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్‌పై 3 వికెట్లు తీసిన కుల్దీప్, షమీ వన్డే ర్యాంకింగ్స్‌లో ప్రయోజనం పొందారు. మూడో స్థానం నుంచి రెండో స్థానానికి చేరుకున్నాడు. మహ్మద్ షమీ కూడా ఒక స్థానం ఎగబాకాడు. కాగా శ్రీలంక స్పిన్ బౌలర్ మహేశ్ తీక్షణ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.